మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ

- కలుషితమవుతున్న తాగు నీరు
- పట్టించుకోని అధికారులు

చిట్యాల: మండల కేంద్రంలోని వెంకట్రావుపల్లి(సీ) గ్రామ సమీపంలో రోడ్డు పక్కనే మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ అయి నెలలు గడుస్తున్న కనీసం పట్టించుకున్న నాథుడే కరువయ్యారు. గత ప్రభుత్వం హయాంలో ఇంటింటికీ మిషన్ భగీరథ ద్వారా తాగు నీరు అందించాలని పైప్‌లైన్ వేశారు. కాగా చిట్యాల నుంచి తిర్మలాపూర్‌కు వెళ్లే ప్రధాన పైప్‌లైన్ లీకేజీ అయి నెలలు గడుస్తున్న ఎవరు పట్టించుకోవడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైప్‌లైన్ లీకేజీ కావడంతో బురదమయంగా మారిందన్నారు. అలాగే నీరు కలుషితం అవడంతో అనారోగ్యం పాలు అవుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే వేసవి కాలం నీరు వృథాగా పోవడంతో తాగు నీటి సమస్య కూడా ఏర్పడే అవకాశం ఉదని వాపోతున్నారు. నిత్యం సంబంధిత అధికారులు ఈ రోడ్డు వెంటనే వెళ్తుంటారు. కానీ అవేమి పట్టించుకోవడం లేదని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి లీకేజీ అయిన పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయించాలని కోరారు.


పైపులైన్ లీకేజీతో వృథాగా పోతున్న నీరు

పట్టించుకోవడం లేదు..



వెంకట్రావుపల్లి(సీ) సమీపంలో కొంత కాలం నుంచి మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ అవుతుందని సంబంధిత అధికారులకు, సిబ్బందికి తెలియజేశాం. కానీ ఎవరు పట్టించుకోవడం లేదు. గతంలో సిబ్బంది ఎన్నో మార్లు పైప్‌లైన్ తవ్వి మరమత్మలు నామామాత్రంగానే చేసిన మళ్లీ లీకేజీ అవుతుందని అన్నారు. రోడ్డు పక్కనే లీకేజీ అవుతున్న అధికారుల చూసిచూడనట్లుగా వ్యహరిస్తున్నారు. త్వరితగతిన పైప్‌లైన్‌కు మత్మతులు చేయించాలి.

- మాదాసు వెంకటేశ్వర్లు, చిట్యాల

భూ సేకరణకు రైతులు సహకరించాలి

- తహసీల్దార్ నాగరాజు


మాట్లాడుతున్న తహసీల్దార్ నాగరాజు

కాటారం: చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా నిర్మించనున్న ప్రధాన కెనాల్స్ కోసం అవసరమయ్యే భూ సేకరణకు రైతులు సహకరించాలని తహసీల్దార్ నాగరాజు కోరారు. కాటారం మండలం జాదారావుపేటలో గురువారం భూ సేకరణ గ్రామసభ నిర్వహించారు. వీరాపూర్, రఘుపల్లి, జాదారావుపేట గ్రామాలకు సంబంధించిన భూ నిర్వాసితుల వివరాలను తహసీల్దార్ చదివి వినిపించారు. ఆదివారంపేట చెరువు నుంచి ఆయా గ్రామాల చెరువులకు కాల్వల ద్వారా నీరు చేరవేయడం కోసం కాల్వల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. దీని కోసం 45.39 ఎకరాల మేర భూమి సేకరించడం జరుగుతుందని అధికారులు వివరించారు. ఎక్కువ భూమి కోల్పోతున్నప్పటికీ సర్వే అధికారులు రికార్డుల్లో తక్కువ భూమి నమోదు చేశారని, నష్టపరిహారం పెంచాలని, కెనాల్ అలైన్‌మెంట్ మార్చాలని పలువురు రైతులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. గతంలో కోల్పోయిన భూములకు పరిహారం పూర్తి స్థాయిలో అందలేదని వారికి విన్నవించారు. రైతుల సమస్యలను ఉన్నతాధికారులకు నివేదించి ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చూస్తామని తహసీల్దార్ రైతులకు నచ్చజెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకన్న, భూ సేకరణ విభాగం, ఇరిగేషన్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలి

- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర, పార్టీ నాయకులు

భూపాలపల్లి రూరల్: బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా గ్రామ, గ్రామాన బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కార్యకర్తలకు సూచించారు. గురువారం పల్లెపల్లెకు రమణన్న కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి మండలంలోని, కమలాపురం, నాగారం, అజాంనగర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏర్పాటు ఆవిర్భవించిన భారత రాష్ట్ర సమితి పార్టీ ఈనెల 27న 25వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న నేపథ్యంలో వరంగల్ జిల్లా ఎల్కతుర్తి మండలం కేంద్రంగా రజతోత్సవ వేడుకలో భాగంగా నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు ప్రతి కార్యకర్త సమయానికి సభ స్థలానికి చేరుకునేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా సభకు సంబంధిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాజిరెడ్డి, ఆయా గ్రామాల్లోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

పలిమెల: రానున్న స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతీ బీజేపీ నాయకుడు, కార్యకర్త పనిచేయాలని పార్టీ మండల అధ్యక్షుడు జనగామ ప్రభాకర్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని మండల పార్టీ కార్యాలయంలో పార్టీ క్రియాశీల సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో మమేకం కావాలన్నారు. కేంద్రం అందిస్తున్న పథకాలు, నిధుల గురించి ప్రజలకు వివరించి కాంగ్రెస్ అబద్దపు ప్రచారాలను ప్రజల్లో ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్రియాశీల సమావేశ ఇన్‌చార్జ్ పిలమరి సంపత్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోయల్కర్ నిరంజన్, మండల సీనియర్ నాయకులు బాలు, నరేష్, బూత్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

టై, బెల్ట్‌ల పంపిణీ



మల్హర్: పెద్దపల్లి జిల్లా మంథని గ్రామానికి నాంపల్లి నరేష్ తన కుమారుడి శాన్విక్ జన్మదినం సందర్భంగా మండలంలోని కొయ్యూరు పీవీనగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం టై, బెల్ట్, ఐడీ కార్డులను ఎంఈఓ లక్ష్మణ్‌బాబు చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో వల్లెంకుంట జిల్లాపరిషత్ పాఠశాల కాంప్లెక్స్ హెచ్ఎం టీ.సుదర్శన్, ఉపాధ్యాయులు సాగర్, అంగన్‌వాడీ టీచర్ రజిత, శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత



రేగొండ: మండలంలోని కొడవటంచ గ్రామానికి చెందిన గంగరబోయిన రాజు చల్లగరిగకు వెళ్తుండగా ఇటీవల ఫోన్ పోగొట్టుకున్నాడు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు వివరాలు నమోదు చేసి సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేశారు. కాగా బాధితుడికి ఎస్సై సందీప్‌కుమార్ గురువారం అందజేశారు.

పరామర్శ



కాటారం: మండల కేంద్రానికి చెందిన రంగు లక్ష్మీనారాయణ, ఉప్పలయ్య, మండలంలోని గుమ్మాళ్లపల్లిలో చల్ల రాజుబాయి ఇటీవల మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు గురువారం పరామర్శించారు. పుట్ట మధు వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జక్కు రాకేశ్, మండల ఇన్‌చార్జ్ జోడు శ్రీనివాస్, జక్కు శ్రావణ్, పంతకాని సద్వలి, కొండగొర్ల వెంకటస్వామి, చీమల వంశీ, వంగల రాజేంద్రచారి, గాలి సదువలి, శ్రీలక్ష్మీచౌదరి, అశోక్, సతీశ్, రాజేంద్రప్రసాద్ ఉన్నారు.

టేకుమట్ల: మండల కేంద్రానికి చెందిన ఓనపాకల శ్రావణ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య మాదిగ, అంబేడ్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు అరకొండ రాజయ్య, ఏఐవైఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మారెపెల్లి రాజ కొమురయ్య పరామర్శించారు.

కరపత్రాల ఆవిష్కరణ



గోవిందరావుపేట: ఇల్లందులో ఈ నెల 17న నిర్వహించే తుడుం దెబ్బ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు నెమలి నర్సయ్య పిలుపునిచ్చారు. మండలంలోని పస్రా గ్రామంలోని కొమురం భీం విగ్రహం వద్ద తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు గొంది కిరణ్ ఆధ్వర్యంలో చలో ఇల్లందు ఆదివాసీ బహిరంగ సభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెమలి నర్సయ్య హాజరై మాట్లాడుతూ.. ఇల్లందులో జరిగే బహిరంగ సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లెం సారయ్య, వట్టం జనార్దన్, ఈక జగ్గారావు, అన్నెబోయిన కేశవరావు, యనగందుల మొగిళి, ముద్దబోయిన రాము, చింత విజయ్, వెంకట్ ప్రసాద్, నక్క బుచ్చన్న, సువర్ణపాక లక్ష్మీ, చింత మేనకబేడితో పాటు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగంపై అవగాహన పెంచడమే లక్ష్యం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్: రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా, జై భీం, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 18, 19, 30 వార్డుల్లో (గాంధీనగర్, ఎల్బీ నగర్, రెడ్డికాలనీ) కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దేవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన యాత్రలో పాల్గొని మాట్లాడారు. దేశంలో పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, టీపీసీసీ సభ్యుడు మధు పాల్గొన్నారు.

శివాలయానికి రూ.2.16 లక్షల విరాళం


విరాళం అందజేస్తున్న దాతలు

చిట్యాల: మండలంలోని నవాబుపేట గ్రామంలో శివాలయ పునర్నిర్మాణానికి దాతలు ముందుకు వస్తున్నారు. మండలంలోని ఏలేటిరామయ్యపల్లి గ్రామానికి చెందిన ఏలేటి నర్సయ్య, లింగమ్మ, ముత్తమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు కొత్తూరు వెంకటమ్మ-స్వామిరెడ్డి, కొత్తూరు హేమ-మల్లారెడ్డి, కొత్తూరు శిరీష-నర్సింహారెడ్డి(డాక్టర్), కొత్తూరు సుష్మ-విజేందర్‌రెడ్డి దంపతులు శివాలయ నిర్మాణానికి రూ.2లక్షల 16వేలు ఆలయ కమిటీ చైర్మన్ కసిరెడ్డి రత్నాకర్‌రెడ్డికి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా రత్నాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. శివాలయ గుడి నిర్మాణానికి ఉమ్మడి జిల్లాలోని ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చెక్క నర్సయ్య, నరేష్, సత్యనారాయణరెడ్డి, సమ్మిరెడ్డి, శంకర్, సారంగం, శరత్, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

రేగొండ: మండలంలోని రేపాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-06 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో ఈ రోజు వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు. పాఠాలు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బుచ్చిరెడ్డి, శంకర్‌లింగం, సురేందర్, తిరుపతి రెడ్డి, రవిందర్‌రెడ్డి, రామ్‌చందర్, గోపాల్‌రెడ్డి, ప్రభాకర్, శిరీష, సరిత, రమాదేవి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి


చిట్యాల: మాట్లాడుతున్న ఎంపీడీఓ జయశ్రీ

మొగుళ్లపల్లి/చిట్యాల/టేకుమట్ల/రేగొండ: జిల్లా కేంద్రంలోని ఈనెల 26న మెగా జాబ్‌మేళాను నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని మొగుళ్లపల్లి తహసీల్దార్ సునీత, చిట్యాల, టేకుమట్ల, రేంగొండ ఎంపీడీఓలు జయశ్రీ, అనిత, వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం ఆయా మండల కేంద్రాల్లో వివిధశాఖల అధికారులతో నిర్వహించిన సమావేశాల్లో వారు వేర్వేరుగా మాట్లాడుతూ.. జిల్లాకేంద్రంలోని పుష్ప ఫంక్షన్‌హాల్‌లో టాస్క్ కంపెనీ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళాను నిర్వహించడం జరుగుతుందని, ఇందులో సుమారు 700 కంపెనీలు పాల్గొంటాయని అన్నారు. జాబ్‌మేళాలో దాదాపు 10 వేలమంది నిరుద్యోగ యువతీ, యువకులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో జాబ్‌మేళాపై విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ఆసక్తి ఉన్నవారు క్యూఆర్ కోడ్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, విద్యార్హతను బట్టి ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఈ సమావేశంలో చిట్యాల సీఐ మల్లేష్, ఎంపీడీవో హుస్సేన్, ఎస్సై అశోక్, మండల వ్యవసాయ అధికారి సురేందర్‌రెడ్డి, ఐకేపీ ఏపీఎం రవివర్మ, పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ తిరుపతి, చిట్యాల తహసీల్దార్ హేమ, ఎస్సై ఈశ్వరయ్య, ఎంపీఓ రామకృష్ణ, వైద్యాధికారి మౌనిక, ఏపీఎం మంజుల, ఏపీఓ అలీమ్‌పాషా, పీఆర్ ఏఈ అరుణ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గీత, టేకుమట్ల తహసీల్దార్ విజయలక్ష్మీ, ఎస్సై దాసరి సుధాకర్, , ఎంపీఓ సురేష్, ఎంఈఓ చిదిరాల సుధాకర్, రేగొండ తహసీల్దార్ శ్వేత, ఏఓ వాసుదేవరెడ్డి, మండల వైద్యాధికారి హిమబిందు, మండల పశువైద్యాధికారి మైథిలీ, ఏపీఎం తిరుమల్‌సింగ్ పాల్గొన్నారు.

ట్రై సైకిళ్ల బహూకరణ


ట్రైసైకిల్ బహూకరిస్తున్న ఉపాధ్యాయులు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరం జెడ్పీహెచ్ఎస్‌లో ఏడవ తరగతి చదువుతున్న తూనూరి సంయుక్త అనే దివ్యాంగురాలికి, పాఠశాలలో సాంఘిక శాస్త్రం బోధిస్తున్న ఉపాధ్యాయుడు అలువాల శ్రీధర్ తన చిన్ననాటి మిత్రుల సహకారంతో ట్రై సైకిల్‌ను గురువారం అందజేశారు. అలాగే మరో నాలుగు ట్రై సైకిళ్లను వివిధ పాఠశాలల్లోని దివ్యాంగులకు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం బాసిరి అన్నపూర్ణ మాట్లాడుతూ పాఠశాలలో అంకితభావంతో పనిచేయడమే కాకుండా దివ్యాంగుల కష్టాలను అర్థం చేసుకొని వారికి చేయూతనివ్వాలని గొప్ప సంకల్పంతో తన మిత్రుల సహకారంతో దాదాపుగా రూ.మూడు లక్షల రూపాయల విలువచేసే ఐదు ట్రై సైకిళ్లను వివిధ పాఠశాలల్లోని అర్హులకు అందజేయడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య


బడిబాట ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

మల్హర్: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని మండల విద్యాధికారి (ఎంఈఓ) లక్ష్మణ్ బాబు అన్నారు. మండలంలోని కొయ్యూరు గ్రామంలోని పీవీనగర్‌లో గురువారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ఎంఈఓ బడిబాటా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వం ఉచిత పాఠ్య పుస్తకాలు యూనిఫాం, మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలు కల్పిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వల్లెకుంట జిల్లాపరిషత్ పాఠశాల హెచ్ఎం సుదర్శనం, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఈఓ ప్రభాకర్

విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి

రేగొండ: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని మండల విద్యాధికారి ప్రభాకర్ అన్నారు. గురువారం రేగొండ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాలల బడిబాట కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న ప్రయోజనాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రేగొండ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు కృష్ణకుమారి, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు దుస్స సధాకర్, తిరుపతి, ఉపాధ్యాయులు సనత్ కుమార్, మోహన్‌సింగ్, విజయ్‌కుమార్, సాగర్ స్కూల్ కాంప్లెక్స్ సీఆర్పీ రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి


మంగపేట: దెబ్బతిన్న వరి పంటను పరిశీలిస్తున్న లక్ష్మణ్‌బాబు

మంగపేట: మండలంలో ఇటీవల కురిసిన వడగళ్ల వర్షంతో పంట నష్టపోయిన బాధిత రైతులకు ప్రభుత్వం వెంటనే ఎకరాకు రూ.25,000 పంట నష్ట పరిహారాన్ని చెల్లించి ఆదుకోవాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు అన్నారు. మండలంలోని మల్లూరు, మొట్లగూడెం, నర్సింహాసాగర్, శనిగకుంట, బాలన్నగూడెం, తిమ్మంపేట గ్రామాల్లో ధాన్యం రాలిపోయిన వరి పంట పొలాలను ఆయన గురువారం పరిశీలించారు. ఆయా గ్రామాల్లోని బాధిత రైతులతో ఆయన మాట్లాడి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ గోవింద్‌నాయక్, జిల్లా సీనియర్ నాయకులు తాటి కృష్ణ, ప్రదీప్‌రావు, ఎడ్లపల్లి నర్సింహారావు, రాజు యాదవ్, శంకర్, సుకుమార్, చిట్టిమళ్ళ సమ్మయ్య, దంతెనపెల్లి నరెందర్, మంగపేట ఎఫ్ఎస్‌సిఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరెందర్, తదితర నాయకులు ఉన్నారు.

వెంకటాపురం(ఎం): ఈదురుగాలులతో మూడు ఎకరాల అరటితోటను కోల్పోయిన రైతు పిట్టల సురేష్‌ను ప్రభుత్వం ఆదుకోవాలని ఎంఎస్‌పీ జిల్లా కార్యదర్శి కాడపాక శ్యాం కోరారు. గురువారం నేలకొరిగిన అరటితోటను సందర్శించి రైతును పరామర్శించారు. పంట చేతికందే సమయంలో ఈదురు గాలుల బీభత్సానికి అరటిచెట్లు విరిగిపోయి పంట కుప్పకూలిపోయిందన్నారు. ప్రభుత్వం రూ.ఆరు లక్షల పరిహారాన్ని రైతుకు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంఎస్‌పీ నాయకులు రమేష్, భాస్కర్ పాల్గొన్నారు.

గోవిందరావుపేట: ఇటీవల కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన వారందరికి రాష్ట్ర ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యలయం ఎదుట సీపీఎం మండల కార్యదర్శి సోమా మల్లారెడ్డి అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీరెడ్డి సాంబశివ హాజరై మాట్లాడుతూ.. గాలి వానతో నష్టపోయిన వారందరికి నష్ట పరిహారం ఇవ్వాలని అన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిట్టిబాబు, గొంది రాజేష్, అంబాల మురళి, గుండు రామస్వామి, పల్లపు రాజు, కొమ్ము రాజు, మంచాల కవిత, శ్రీరామోజు సువర్ణ, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వాన్ని చాటుకున్న కానిస్టేబుల్

రేగొండ: మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కిరణ్ సింగ్ సకాలంలో స్పందించి ఒకరికి ప్రాణం పోశాడు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని నారాయణాపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి పాము కుట్టిందన్న సమాచారం తెలుసుకున్న కిరణ్‌సింగ్ ఎస్సై సందీప్‌కుమార్ ఆదేశాల మేరకు తన మిత్రుడి వాహనంలో పరకాలలో ప్రభుత్వాసుపత్రికి తరలించి, మెరుగైన వైద్యం కోసం హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్సను అందించాడు. కాగా బాధితుడికి వైద్యం అందించిన డాక్టర్లు సకాలంలో ఆస్పత్రికి తీసుకురావడంతో ప్రాణపాయం తప్పిందని తెలిపారు. కాగా ప్రాణాలు కాపాడిన కిరణ్‌సింగ్‌కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

అనుమానితులకు ఆశ్రయం ఇవ్వొద్దు

- ఎస్సై రమేశ్


గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై రమేశ్

పలిమెల: అనుమానాస్పద వ్యక్తులకు ఆశ్రయం కల్పించొద్దని ఎస్సై రమేశ్ గ్రామస్తులకు సూచించారు. కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా గురువారం మండలంలోని ముకునూరు గ్రామంలో ఎస్సై రమేశ్ ఆధ్వర్యంలో పోలీసులు కార్డన్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రమేశ్ గ్రామస్తులతో మాట్లాడుతూ అనుమానితులు ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మావోయిస్టుల దుశ్చర్యల గురించి వివరిస్తూ వారికి సహాయం చేయడం ఆశ్రయం కల్పించడం చట్టరీత్యా నేరమని, అలా చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే గుడుంబాకు బానిస అయ్యి జీవితాలు నాశనం చేసుకోవద్దని, గుడుంబా అమ్మినా, తయారు చేసి సరఫరా చేసినా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వేసవి కాలం నేపథ్యంలో ఎండలపై జాగ్రత్తలు పాటించాలని, మధ్యాహ్నం సమయంలో ఎవరు బయటికి రావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్, టీజీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.

గురుకులాల్లో నాణ్యమైన భోజనం

- గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ బానోత్ రవిచందర్

ములుగు: గురుకులాల్లో డైట్ చార్జీలు పెరిగిన తరువాత విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందుతుందని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ బానోత్ రవిచందర్ సూచించారు. ఈ మేరకు గురువారం ఆయన జిల్లా కేంద్రంలోని బాలికల ఆశ్రమ గురుకుల పాఠశాలను మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. మెను చార్ట్ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. స్వయంగా కిచెన్‌కు వెళ్లి సిద్ధం చేసిన రోజువారి భోజనాన్ని చూశారు. ప్రతీ రోజూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచారని అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్‌పాషా, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుక్కల నాగరాజు ఉన్నారు.

పరిశుభ్రతపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

కాటారం: మండలంలోని దేవరాంపల్లి, రేగులగూడెం, అల్లీపూర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం పోషణ పక్వాడలో భాగంగా పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. హ్యాండ్ వాష్, పరిసరాల పరిశుభ్రతపై గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో అంగన్‌వాడీ టీచర్లు కమలాదేవి, అన్నపూర్ణ, శ్రీలతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.